ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -249 పేజీలు - 08 వెల - 04/- శనివారం 12 జులై 2025

# జనాభా వృద్ధికి పాలసీ తెస్తాం

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అమరావతిలో సమ్మిట్



- హాజరైన సీఎం చంద్రబాబు
- -జనాభా పెరగాలని పిలుపు
- రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై ఫోకస్ పెట్టాం: చంద్రబాబు
- మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు
- అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం
- జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య



**అమరావతి, , జులై 11 ఆంధ్ర ప్రగతి :**
జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు మిగతా2లో...

# మాతృబాష అమ్మ హిందీ పెద్దమ్మ

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్




**హైదరాబాద్,, జులై 11 ఆంధ్ర ప్రగతి :**
విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందనిమిగతాది 2లో...

## ఏపీ మద్యం కుంభకోణం కేసులో

# నిందితుల ఆస్తుల జప్తు

### విజయవాడ కోర్టు అనుమతి

రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు

ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు



2లో



# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

మోహన్ భగవత్ వ్యాఖ్యలు

మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

2లో

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

అధికారులకు సిఎం చద్రబాబు సూచన




2లో

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



2లో

# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హెూటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్, జులై 11 ఆంధ్ర ప్రగతి :**
హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హెూటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా



మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును

పెంచిన ట్రంప్ ప్రభుత్వం

రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు

యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు



2లో

# జనాభా వృద్ధికి పాలసీ తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ-చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు-2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలు తక్కువ కాదు.. జనాభా లో
50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

# మాతృబాష అమ్మ హిందీ పెద్దమ్మ

(మొదటి పేజీ తరువాయి) ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్పైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష..







రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం
తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**దయనీయంగా ఉన్నా అండగా నిలవని కూటమి - పెరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా వ్యవహారం**

**జగన్పరామర్శలకు వెళితే తట్టుకోలేని పెద్దలు -మాజీమంత్రి, వైకాపానేత పేర్నినాని విమర్శలు**

అమరావతి,**జులై 11 ఆంధ్ర ప్రగతి :**రాష్ట్రంలో రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గిట్టుబాటు ఇవ్వడం లేదని వైసీపీనేత మాజీమంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అన్నారు. రైతుల వద్దకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ వెళ్తే ఏడుస్తారు అని కూటమి ప్రభుత్వంను విమర్శించారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అని పేర్కొన్నారు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్ గారిని తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా? అని పేర్ని నాని ప్రశ్నించారు. శుక్రవారం అమరావతిలో మాజీమంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, కోకో.. తాజాగా మామిడి పంటలు పండుతున్న రైతుల కడగండ్లు ప్రభుత్వానికి కనిపించటం లేదు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అర్థం ఏంటి?. ముందు నుంచి ఒకరు.. వెనుక నుంచి మరొకరు కోస్తారని అర్థమా?. రైతుల గోడు పట్టించుకునే నాధుడు లేడు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్‌ను తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా?. హామీలు ఇచ్చిన మూడు పార్టీల్లో ఇద్దరు అవునంటారు.. మరొకరు తెలియదు అంటారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల బాధలు పట్టించుకుంటు-న్నారా?. మిర్చి, పొగాకు రైతుల బాధలు చూడటానికి వెళ్తే సినిమా సెట్టింగుల యాత్రలు అంటారు. జగన్ వెళ్తుంటే విమర్శిస్తారు.. మీరు వెళ్ళి చూస్తుంటారు. మిర్చి యార్డు ఉన్న కేంద్ర మంత్రి రైతుల కోసం వెళ్లారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల కోసం వెళ్లారా?. మీరు పట్టించుకోరు, రైతులకు గిట్టు-బాటు-ఇవ్వరు.. జగన్ వెళ్తే ఏడుస్తారు' అని పేర్ని నాని మండిపడ్డారు. పొగాకు రైతుల కోసం జగన్ వెళ్తే ఒక 20 మంది పచ్చ మూకలను పంపిస్తారు. వాళ్లకు డబ్బులు ఇచ్చి పంపిస్తారు. మీ టీ-వీ డిబేట్లలో డబ్బులు ఇచ్చి జగన్‌ను తిట్టిస్తారు. జగన్‌ను తిట్టకుండా ఒక్క డిబేట్ ఉంటు-ందా?. మీరు వచ్చినప్పటి నుంచి చేసిందేమీ లేదు కాబట్టి.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టు-కున్నారు. ఉదయం, సాయంత్రం మీ వ్యాపారం మొత్తం జగన్ మీదే కదా. ఇవాళ మామిడి రైతుల గురించి ఇష్టం వచ్చినట్లు-మాట్లాడుతున్నారు. జగన్ పర్యటనకు హెలెక్రాప్టర్కు పర్మిషన్ ఇవ్వరు. తప్పుడు మాటలు.. విష ప్రచారం.. అసత్యాలు మాట్లాడుతున్నారు. జగన్ బంగారుపాళ్యం వెళ్తున్నారని కేబినెట్లో తీర్మానం చేస్తారు. వీళ్లకు అబద్దాల ప్రచారం తప్ప మరొకటి లేదు. 9వ తేదీ జగన్ వెళ్ళగానే 260 కోట్లు-విడుదల చేశామన్నారు.. జీవో వచ్చిందా. ఎవరి-కై-నా సమాచారం ఉందా?. ఒక్క మామిడి రైతుకన్నా న్యాయం చేశారా. రైతు కష్టం గురించి తెలియని వాళ్ళు.. విచిత్రమైన వ్యవసాయ శాఖ మంత్రి 80 శాతం కొనేసాము అంటారు. మరో మంత్రి 90 శాతం కొన్నారని అంటారు.. ఎవరిది నిజం' అని పేర్ని నాని ఫైర్ అయ్యారు. జగన్ వెళ్తున్నారని.. వాడు, వీడు అంటున్నాడు. మిమ్మల్ని వాడు, వీడు అనలేమా. జగన్ ఎప్పుడు కూడా వాడు, వీడు అని శత్రువుల గురించి కూడా మాట్లాడరు. అమ్మఒడి అందరికీ వేశామని చెప్పారు.. లక్ష మందికి అయినా 13 వేలు పడ్డాయా. ఈ దిక్కుమాలిన ప్రభుత్వం దగ్గరి నుంచి ఎలా వంచించాలో నేర్చుకోవాలి. 6.50 లక్షల టన్నుల పంట పండింది. 80 శాతం కొన్నామని వ్యవసాయ శాఖ మంత్రి.. 90 శాతం కొన్నామని సివిల్ స్లపై మంత్రి చెబుతారు. కలెక్టర్ మాత్రం 67 శాతం అని చెప్పారు. ఒక్క రైతు దగ్గరకు వెళ్లని వ్యవసాయ మంత్రి 80 శాతం కొనేసామని చెప్పారు.. సివిల్ స్లపై మంత్రి 90 శాతం అంటారు. మీ అబద్ధాలకు పోయే కాలం రాదా. ఫైనాన్స్ కాన్కరెన్స్ లేకుండా జీవో ఫైల్ జెనరేట్ చేశారు. ఏమీ చేయకుండా మమ అనేశారు' అని పేర్ని నాని విమర్శించారు.

## ట్రంప్ కొత్త బిల్లు ఎఫెక్ట్.. భారతీయ విద్యార్థులకు, టూరిస్టులకు అమెరికా షాక్!

అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్-ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది. అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.
బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే (ఎక్స్‌చేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది.బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది. ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ-94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు.

# పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

**పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి**

**అధికారులకు సీఎం చద్రబాబు సూచన**

అమరావతి,**జులై 11 ఆంధ్ర ప్రగతి :**జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

# ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల ఆస్తుల జప్తు

**విజయవాడ కోర్టు అనుమతి**

**రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు**

**ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీలోగా నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు**

అమరావతి,**జులై 11 ఆంధ్ర ప్రగతి :** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారి ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేయడానికి అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతివాదులకు ఆగస్ట్ 1వ తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని కేసు దర్యాప్తు చేస్తున్న అధికారికి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. జప్తు చేయనున్న వాటిలో, గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ. 8 కోట్ల నగదు కూడా ఉంది. అలాగే డిస్టిలరీలు, నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయి.

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.
ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

**మోహన్ భగవత్ వ్యాఖ్యలు**

**మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు**

**భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్**



న్యూఢిల్లీ, **జులై 11 ఆంధ్ర ప్రగతి :** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 12 జులై 2025

# నంద్యాల లతీఫియా మసీదు వద్ద టెన్షన్ టెన్షన్...!

-గత శుక్రవారం మసీదులో అధిపత్యం కోసం టిడిపి నేతల మధ్య వాగ్వాదం.

-కోట్ల విలువైన వక్ఫ్ ల్యాండ్ పై అధిపత్యం కోసం రెండు వర్గాలుగా విడిపోయిన టిడిపి నేతలు.

-రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా, మంత్రి ఫరూఖ్ అనుచరుల మధ్య కొనసాగుతున్న కోల్డ్ వార్.





**ఆంధ్రప్రగతి నంద్యాల టౌన్ జూలై 11:**
నంద్యాల లతీఫియా మసీదు వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది. గత శుక్రవారం మసీదులో అధిపత్యం కోసం టిడిపి నేతల మధ్య వాగ్వాదం జరిగింది. కోట్ల విలువైన వక్ఫ్ ల్యాండ్ పై అధిపత్యం కోసం రెండు వర్గాలుగా టిడిపి నేతలు విడిపోయారు. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా, మంత్రి ఫరూఖ్ అనుచరుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ రోజు శుక్రవారం ప్రార్థనల నేపథ్యంలో మసీదు వద్ద ఇరువర్గాలకు చెందిన టిడిపి నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షుడు మేనియా మనియార్ ఖలీల్ మాట్లాడుతూ రాష్ట్ర వక్ఫ్ బోర్డు మే 14న నూతన కమిటీని ఎంపిక చేసిందని తెలిపారు. లతీఫీయా మసీదుకు వక్ఫ్ బోర్డ్ ఆస్తి కాపాడేందుకు నూతన కమిటీని ఏర్పాటు చేసిందని, గత రెండు నెలల నుండి కమిటీ వస్తుంటే ఇక్కడ కొందరు అడ్డుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మసీదు మరమ్మతులు, మసీదును అభివృద్ధి చేసేందుకు కమిటీ ఏర్పాటయిందని ఆయన వివరించారు. స్థానిక మంత్రి ఫరూక్ సహకారంతో మసీదును అభివృద్ధి చేస్తామన్నారు. మసీదుకు వచ్చే ఆదాయంతో అలాగే దాతల సహకారంతో అభివృద్ధి చేస్తామని ఎవరైనా అందుకు సహకరించవచ్చుని ఇలా అడ్డుకోవడం తగదని ఖలీల్ పేర్కొన్నారు మసీదు నూతన కమిటీ అధ్యక్షులు దర్గా షేక్ జాహిద్ హుస్సేన్ కార్యదర్శి ఖలీల్ మాట్లాడుతూ మసీదుకు చెందిన దాదాపు రెండున్నర లక్షల రూపాయలు బ్యాంకులో ఉన్నాయని, వాడితో అభివృద్ధి చేస్తామన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా తమన అడ్డుకోవడం తగదని, ఆయన సహకరిస్తే తప్పకుండా అభివృద్ధి చేస్తామన్నారు. తామేమి గొడవలకు దిగడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అఫ్జల్ అహ్మద్, ఖాదర్బాషా, మాలి భాష అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించండి.

**విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయండి.**

**పీ4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలి.**

**రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.**

**నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు చర్యలు తీసుకోండి.**

**పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 11:**
స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విశేష కృషి చేయాలని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోనే అభివృద్ధి ఫలితాలు ఏ విధంగా ఉన్నాయో చూస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యమై గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు చేయి చేయి కలిపి పనిచేస్తే తప్పకుండా స్వర్ణాంధ్ర-2047 విజన్ సాధ్యమైతుందని తెలిపారు.
నంద్యాల నియోజకవర్గంలో అవసరమైనన్ని వనరులు ఉన్నాయని వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకున్నట్లయితే తద్వారా సంపద సృష్టించి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.
పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేయడం జరుగుతుందన్నారు.
ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నామని ఈ లక్ష సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి .రాజకుమారి మాట్లాడుతూ...స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ విశేష కృషి చేయాలన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి
విద్యా, వ్యవసాయం, పాడిపరిశ్రమాభివృద్ధి, అలాగే వివిధ రంగాలలో అభివృద్ధి చెందిందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో రైతులు ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు. పంటలకు సంబంధించి సాగునీరు, పంట దిగుబడి తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలో ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు. ఎన్ని హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఎంత దిగుబడి వస్తుంది అనే విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉండాలన్నారు.

# రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 11:**
ఆంధ్రప్రదేశ్ డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా మరియు ఈగల్ టీం ఐజి అకే.రవికృష్ణ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నేడు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్. యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా 17330 విజయవాడ %శీ% హుబ్లీ ప్యాసింజర్ రైల్ తో పాటు నంద్యాల రైల్వే స్టేషన్ లో వెయిటింగ్ హాల్, పార్సిల్ ఆఫీస్ , క్యాంటీన్లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం మరియు అనుమానం ఉన్న పలు రైలు బోగిలను తనిఖీలు చేశారు. నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలములో భాగంగా గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలన మరియు అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి, ఈగల్ టీం సిబ్బంది, స్పెషల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు గంగయ్య యాదవ్, కుమారి ఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉర్దూ స్కూల్ సందర్శించిన ఎన్ఎండి.ఫిరోజ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 11:**
నంద్యాల పట్టణం లోని స్థానిక 38వ వార్డు నందమూరి నగర్ నందు గల మున్సిపల్ ప్రాధమిక ఉన్నత ఉర్దూ పాఠశాల ను సందర్శించిన నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులకు తల్లికి వందనం పథకం వచ్చిందా లేదా అని అడిగి తెలుసుకొని ఒక వేళ పథకం రాని విద్యార్థులకు సచివాలయ సిబ్బందికి తెలియజేసి ఎందుకు రాలేదు అన్న విషయంపై చర్చించి రెండో విడతలో వచ్చేలా చూడండి ఆయన తెలియజేశారు.ఒకే కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం పథకం వేసినందుకు ఒక్కసారిగా సీఎం చంద్రబాబు నాయుడు కి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్ కి విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున థాంక్యూ సీఎం సార్,థాంక్యూ లోకేష్ సార్,థాంక్యూ ఫరూక్అని నినాదాలు చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు, తాటికొండ మహేష్ బాబు,హిమమ్ హుస్సేన్, చిన్న రాముడు, లాయర్ బాబు రావు,విద్య కమిటీ చైర్మెన్ షేక్ పర్వీన్, హెడ్ మాస్టర్ జానీ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం.

**-విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 11:**
మహానంది మండలం గ్రామాల్లోని అన్ని సబ్స్టేషన్లలో 5 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రెండవ శనివారం సందర్భంగా విద్యుత్ సబ్స్టేషన్లలో మెయింటెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే రైతులకు త్రీఫేస్ సప్లై రాత్రి 12 గంటల నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పల్లకిలో విహరించిన మహానందీశ్వర దంపతులు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 11:** మహానంది పుణ్యక్షేత్రంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ,శాంతరామ్ భట్, హనుమంతరావు శర్మలు అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ఆసంక్రమిత్ర వ్యాధుల క్వాలిటీ అసెస్మెంట్ సర్వే.

**సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ అధికారి. విజయ కుమారి.**




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 11:**నంద్యాల జిల్లాలో-శిరివెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ కాలేజ్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ వారి ఆధ్వర్యంలో ఎన్సీడీ 3.0 క్వాలిటీ అసెస్మెంట్ సర్వేను నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో మెడికల్ కాలేజ్ విద్యార్థులు గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటి దగ్గర అధిక రక్తపోటు మరియు మధుమేహం ఇతర సంబంధిత వ్యాధుల గురించి సర్వే చేసి క్వాలిటి అసెస్మెంట్ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎన్.సి.డి. జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుచూ, ఎటువంటి లక్షణాలు లేకుండా, ఒక వ్యక్తి చాలా సంవత్సరాలు అధిక రక్తపోటుతో బాధపడవచ్చు. లక్షణాలు లేకపోయినా, గుండె నాళాలకు ఎల్లప్పుడూ ప్రమాదం ఉంటుంది, ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.
స్ట్రోక్ లేదా గుండెపోటు హైపర్టెన్షన్కు దారితీసే ప్రధాన కారకాల్లో ఒకటి. జీవనశైలి రుగ్మత, ప్రజలు నిద్ర, ఆహారం, వ్యాయామం, ఒత్తిడి మరియు పనితో సహా జీవితంలోని దాదాపు అన్ని అంశాలతో ఆందోళనలకు గురవుచున్నారు. అది చివరికి రక్తపోటుకు దారి తీస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో నాన్ కమ్యూనికబుల్ డిసీస్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ కాంతారావు నాయక్ మరియు మెడికల్ కాలేజ్ సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ హెచ్ ఓ డి,విజయ్ కుమారి మేడం అసిస్టెంట్ ప్రొఫెసర్స్, డాక్టర్ జాహ్నవి- డాక్టర్ హేమలత మరియు లెక్చరర్స్ ఇన్ సోషల్ సైన్సస్, నంద్యాల మెడికల్ కాలేజ్ సిబ్బంది మరియు శిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ముకేశ్, సిహెచ్ఓ -రామ మోహన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కూటమితోనే అభివృద్ధి సాధ్యం.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 11:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని గాజులపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల యూనిటీ ఇన్చార్జి గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బసాపురం గ్రామంలో పదవరోజు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఉచితంగా ఇస్తున్నారని, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, హుస్సేన్ భాష, హుస్సేన్ బాషా, మునీర్ బాషా, మునాఫ్, కె ఎస్ ఎస్ సభ్యుడు ఇర్ఫాన్, టీడీపీ కార్యకర్తలు, చాంద్, హుస్సేన్ భాష, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థినిలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 11:** నంద్యాల పట్టణంలోని 36 వార్డ్ నందు ఉన్న సెయింట్ జోసెఫ్ స్కూల్ ని ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్శించడంతో అక్కడ తల్లికి వందనం పథకం పొందిన విద్యార్థినిలు మంత్రి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అక్కడ ఉన్న సిస్టర్స్ ను అడిగి తల్లికి వందనం లబ్ధిదారుల వివరాలు తెలుసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది వారి చదువు కోసం తల్లికి వందనం పథకం అమలు చేశామని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ తెలియజేశారు.

## మహానంది ఎస్సై కు సన్మానం.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 11:** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మౌలాలి స్వామి జియారత్ వేడుకలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం మౌలాలి స్వామి కమిటీ సభ్యులు మహానంది పోలీస్ స్టేషన్ కు చేరుకొని, ఎస్సైని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మృతుజావలి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప విద్యాశాఖాధికారి మొహమ్మద్ బేగ్ మరియు టీచర్లపై విచారణ చేపట్టాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 11:**



నంద్యాల జిల్లాలోని రేవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న హిందీ టీచర్ కొప్పెర సతీష్ కుమార్ పై విచారించి నివేదిక ఇవ్వాలని అప్పటి నంద్యాల ఉప విద్యాశాఖాధికారిగా పనిచేసిన అప్పటి మహమ్మద్ బేగ్ ను పలుమార్లు కర్నూలు డిఇఓ ఆదేశాలు జారీచేయడం జరిగిందని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ తెలిపారు. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ విచారణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సతీష్ కుమార్ అను నా స్టేట్మెంట్ రికార్డు చేయకుండానే 27.12.2023న సాయంత్రం 05:30 గంటలకు సెయింట్ జోసెఫ్ హైస్కూల్, నంద్యాలలో రహస్యంగా సమావేశం కావాలని కె. శివయ్య, యన్. శ్రీనివాసులు. డి. మౌలాలి, కె. క్రిష్ణారావు, కె. సాంబశివుడు, ఎస్. చంద్రశేఖర్, ఎన్.వి. భాస్కర్ రెడ్డి, బిపి వెంకటేశ్వర రెడ్డి, యం. రామచంద్రా రెడ్డి కలిసి తప్పుడు మరియు మోసపూరిత స్టేట్మెంట్లు రికార్డు చేసుకొని ఒక కుట్రపూరితంగా కె. సతీష్ కుమార్ కు నష్టం చేకూర్చేలా అపరాధిక కుట్రదారులలో కలిసి కుట్ర పన్ని తప్పుడు విచారణ నివేదిక కర్నూలు డిఇఓ కు 02.01.2024న సమర్పించడం జరిగిందని, ఇది చట్టరీత్యా నేరమని అంతేకాకుండా మనేకా గాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 1978 లో ఇచ్చిన సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం తప్పుడు రిపోర్టు చెల్లదని తెలిపారు. ఈ విషయంలో బాధ్యులందరిపై శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయాలని మరియు క్రిమినల్ కేసు నమోదుకై సిఫారసు చేయాలని 10.04.2024న విద్యాశాఖ కమీషనర్, ఆర్జేడీ లకు పిర్యాదు చేయగా, వారు విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారని తెలిపారు. విచారణకు సంబంధం లేని వ్యక్తులతో కలిసి వారితో తప్పుడు స్టేట్మెంట్స్ రికార్డు చేసి తప్పుడు/మోసపూరిత విచారణ నివేదిక సమర్పించిన మొహమ్మద్ బేగ్ మరియు వారికి సహకరించిన టీచర్లు కె. శివయ్య, యన్. శ్రీనివాసులు. డి. మౌలాలి, కె. క్రిష్ణారావు, కె. సాంబశివుడు, ఎస్. చంద్రశేఖర్, ఎన్.వి. భాస్కర్ రెడ్డి, బిపి వెంకటేశ్వర రెడ్డి, యం. రామచంద్రా రెడ్డి లపై బహిరంగంగా విచారించి తద్వారా శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయాలని మరియు క్రిమినల్ కేసు నమోదుకై సిఫారసు చేయాలని నేడు నంద్యాల డీఈఓ జనార్ధన్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించినట్లుతెలిపారు.

# రైతులు తప్పకుండా పంటల భీమా చేయాలి.

### పంటల బీమాపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.
### రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు. -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 11:**
జిల్లాలోని రైతులందరూ తమ పంటలకు తప్పకుండా పంటల బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ పై అగ్రికల్చర్, హార్టికల్చర్, బ్యాంకు అధికారులతో జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో రైతులు వివిధ రకాల పంటలు పండిస్తుంటారని రైతులు వేసే ప్రతి పంటకు తప్పనిసరిగా పంటల బీమా చేయించాలన్నారు.
పంటల బీమా చేయించడం వల్ల తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయి న రైతులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లిస్తారన్నారు. కావున రైతులు ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. పంటల బీమాకు సంబంధించి కౌలు రైతులతో సహా పంట వేసిన ప్రతి రైతు పంటల బీమాలో చేరడానికి అర్హులన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని రైతులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఖరీఫ్, 2025 సంవత్సరానికి సంబంధించి నంద్యాల జిల్లాలో రైతులు ఏ ఏ పంటలు సాగు చేశారో ఆ పంటలన్నింటికీ క్రాఫ్ ఇన్సూరెన్స్ తప్పకచేయించే విధంగా అగ్రికల్చర్, హార్టికల్చర్, అధికారులు సిబ్బంది రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రైతులు తాము వేసిన పంటలకు సంబంధించి ఎటువంటి సందేహాలున్న దగ్గరలోని ఆర్ఎస్ కె కేంద్రాలకు వెళ్లి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలు ఎరువు మందులు పంపిణీ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతుల నుంచి సమస్యలు రాకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ప్రతితల్లికీ ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలకు ఆర్థిక సమస్యలు తలెత్తకుండా వారి విద్యాభ్యాసం కొనసాగించేందుకు తల్లులను ప్రోత్సహించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ పథకం ద్వారా ఎటువంటి చిన్న సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ ఏడి నాగరాజు, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, అగ్రికల్చర్ ఏవోలు, ఉద్యానవన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా,పొగాకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**- డీఎస్పీ కె. ప్రమోద్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జులై 11:**
ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వద్ద నిషేధిత పదార్థాలు గుట్కా , పొగాకు ఉత్పత్తులను అమ్మినట్లయితే సంబంధిత షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్ళగడ్డ డీఎస్పీ కొలికపూడి ప్రమోద్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన " ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ " కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి స్కూలు , కాలేజీలకు 100 మీటర్ల సమీప దూరంలో ఉన్న దుకాణాలలో తనిఖీలను చేపడుతున్నామని డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. పొగాకు కు సంబంధించిన చుట్ట , బీడీ , సిగరెట్లు దుకాణాల్లో అమ్మవద్దని పొగాకు అనే మత్తు పదార్థం విద్యార్థుల జీవితాలను చెడు వ్యసనాలకు



బానిసగా మార్చే అవకాశం కలుగుతుందని విద్యార్థులు మంచి మార్గంలో నడవాలంటే వారి పాఠశాల చుట్టూపక్కల మంచి వాతావరణం ఉండాలని డీఎస్పీ ప్రమోద్ పేర్కొన్నారు. విద్యార్థులు , యువత , ప్రజలు మత్తు పదార్థాలకు , చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దనీ డీఎస్పీ ప్రమోద్ కోరారు. సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి , డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సేవించినా , విక్రయించిన చట్టరీత్యా నేరమని తెలుపుతూ ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అన్నారు.
ప్రతి ఒక్కరూ వీటిని నిషేధించాలని , ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారమిచ్చిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచబడతాయని డీఎస్పీ ప్రమోద్ తెలిపారు.

# దీపం పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం.

### సుపరిపాలనలో-తొలి అడుగు. : రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 11:**
నంద్యాల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 10 వ రోజు నంద్యాల 36 వార్డ్ లో వార్డ్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ...గతంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే దీపం పథకం 1.0 అని పెట్టి మహిళా మణులు వంటింట్లో పడుతున్నటువంటి ఇబ్బందులను గ్యాస్ సిలిండర్ లు ద్వారా తీర్చారని, మరల మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు గతంలో ఏదైతే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారో, ఆ హామీ నిలబెట్టుకుంటూ దీపం 2.0 పథకాన్ని అమలు





చేస్తున్నామన్నారు. అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు వారి వారి జిల్లాలలో ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ఇవ్వడం జరిగిందన్నారు ఇలా ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీ రాములు, పుల్లయ్య, 99 బూత్ కన్వీనర్లు సునీల్ కుమార్, బాబు, టీడీపీ నాయకులు రవి,విజయ్, రూబెన్, ప్రమోద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మనసుల్ని తాకిన మధురపు ఘట్టం..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 11:** నంద్యాల వీసీ కాలనీలో నివసిస్తున్న ఒక శారీరక మానసిక వికలాంగుడు %-% తనకు ప్రతి నెల మొదటి తేదీన ఇంటికే వచ్చి పెంచిన వికలాంగ పెన్షన్ అందుతోందని చెప్పుకుంటూ, వార్డు పర్యటనకు వచ్చిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ కు కృతజ్ఞతగా పూలమాల వేసాడు. ఫిరోజ్ అతని ఆత్మీయ స్వాగతానికి ప్రతిస్పందనగా అదే పూలమాలను తిరిగి అతనికే వేసిన విధానం అందరి హృదయాలను తాకింది. ఆ వికలాంగ సోదరుడి కళ్లలో కనిపించిన ఆనందం ఆ చిరునవ్వులో పరవశమైన భావం,అందరి కళ్లల్లో నీరువచ్చేలా చేసింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ ఆత్మీయంగా మాట్లాడి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకొని తనకు ఏ సమస్య వచ్చిన తన దగ్గరకు రావొచ్చని తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు.



# మహిళల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన శక్తి యాప్

## వాట్సాప్ నంబర్ 7993485111..!





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 11:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ డౌన్లోడ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ వాట్సాప్ నంబర్ పై పాఠశాలలు,కళాశాలలో పోలీస్ సిబ్బందితోపాటు శక్తి టీం బృందాలు విస్తృతంగా పర్యటించి అవగాహన కల్పించాలనే జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేడు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పించారు. శక్తి టీం బృందాలు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్, అంగన్వాడీ కేంద్రాలు,నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ వివిధ మహిళా వసతి గృహాలు మరియు ముఖ్యమైన కూడళ్లలో ప్రజలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ మహిళల సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా రక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు.

అత్యవసర పరిస్థితులలో పోలీస్ స్టేషన్ కు వెళ్లవలసిన అవసరం లేకుండా శక్తి ద్వారా డయల్ 112 మరియు ?? బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు మరియు మహిళలకు శక్తి వలన కలిగే ప్రయోజనాల గురించి గోడప్రతుల ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు, మహిళలతో పాటు ప్రజలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు శాఖ ప్రజలకు మరింత సేవలు అందించడంలో భాగంగా శక్తి వాట్సాప్ నంబర్ 799348511 నంబర్ సేవ్ చేసుకొని పోలీసు వారి సేవలు పొందవచ్చునని తెలియజేశారు. పై వాట్సాప్ నంబర్ కు కాల్స్ లేదా మెసేజ్ చేసిన కొద్ది నిమిషాల్లోనే శక్తి టీం బృందాలు స్పందించి ఆపదలో ఉన్న వారి చెంతకు వెళ్లి రక్షణ కల్పిస్తారని ఈ సేవలో 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుచున్న , ఎవరైనా పోలీస్ వారి నిబంధనలను ఉల్లంఘించిన,ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ నేరాలు, వరకట్న వేధింపులు, ప్రేమ పేరుతో జరుగుచున్న మోసాలు, మహిళలు/చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి తెలిసిన వెంటనే 112,181,1098,1930 మొదలగు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని మరియు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఉండాలని పోలీస్ సిబ్బంది మరియు శక్తి టీం బృందాలు అవగాహన కల్పించారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 11:** నంద్యాల వ్యవసాయ సంచాలకులు ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నంద్యాల మండలంలోని పలు ఎరువుల గోడౌన్లు , రిటైల్ షాపులు మరియు హోల్సేల్ షాపులను రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు నంద్యాల వారు శ్రీ ఆంజనేయ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మరియు సాంకేతిక వ్యవసాయ అధికారి కిషోర్ , అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు , నందికొట్కూరు గిరీష్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు షేక్షావలి మరియు పవన్ కుమార్ పలు ఎరువుల దుకాణాల మరియు గోడౌన్ లను తనిఖీ చేసి, ఎరువుల నిలువలను, స్టాక్ రిజిస్టర్లను, వివిధ అనుమతి పత్రాలను పరిశీలించడం జరిగినది. ఈ తనిఖీలలో భాగంగా సుదర్శన్ ట్రేడర్స్ నందు 2.5 లక్షల విలువైన 18.45 మెట్రిక్ టన్నుల ఎరువులను తాత్కాలికంగా అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నంద్యాలలోని గోడౌన్ మరియు ఎరువుల దుకాణాల యజమానులు ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారము ఎరువుల వ్యాపారం చేయాలని, గోడౌన్లు మరియు దుకాణాల యందు ఎరువుల నిలువల వివరాలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్లు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని అదేవిధంగా ఎరువులను రైతులకు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని , ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలియజేయడం జరిగినది. అలాగే జిల్లాకు కేటాయించిన ఎరువులను నంద్యాల జిల్లాలోనే విక్రయించాలని తెలియచేశారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడం జరిగినది.ఈ ఆకస్మిక తనిఖీలు ఇకముందు కూడా కొనసాగుతాయని తెలిపారు.

# మైనర్ల కు వాహనాలు ఇస్తే వాహన యజమానుల పై చర్యలు .

### గత 6 నెలలో 640 కేసులు నమోదు. -కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ జులై 11 ఆంధ్ర ప్రగతి :** జిల్లాలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ వారి వాహనాలకే కాక పక్కవారి వాహనాలకు సైతం ప్రమాదాలు తెచ్చిపెడుతున్న మైనర్ల పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై మరియు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. మరలా ఇలాగే వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేలు జరిమానా విధిచడం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా మరలా అదే విధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక లైసెన్స్ ను జీవితాంతం రద్దు చేయడం జరుగుతుందన్నారు.



మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజలందరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలనే, ప్రజలందరూ జిల్లా పోలీసు వారికి సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. గత 6 నెలలో జనవరి 171 కేసులు , జరిమానా రూ. 91,485. ఫిబ్రవరి 398 కేసులు , జరిమానా రూ. 2,12,930. మార్చి 13 కేసులు, రూ. 65,455. ఏప్రిల్ 9 కేసులు రూ. 45,315, మే 30 కేసులు , రూ. 1,51050. జూన్ 19 కేసులు రూ. 95,665 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కర్నూల్ రైల్వే స్టేషన్లో రైళ్లలో ఈగల్ టీం ఆకస్మిక తనిఖీలు....



**కర్నూలు జులై 11 ఆంధ్ర ప్రగతి :** గంజాయి, మత్తు పదార్ధాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కర్నూలు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా శుక్రవారం కాచిగూడ నుండి గుంటూరు కు కర్నూలు మీదుగా వెళ్లే గుంటూర్ ఎక్స్ప్రెస్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 17254 ) ని బోగిలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్త పదార్ధాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్థానిక పోలీసులకు



లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ఈగల్ టీం పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ పోలీసులు, రైల్వే ఆర్పీఎఫ్, జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

# శాకాంబరి దేవిగా శ్రీ కనక దుర్గాదేవి.



ఆంధ్ర ప్రగతి అవుకు జూలై 11: నంద్యాల జిల్లా, అవుకు మండలం అన్నవరం పొలిమేరలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానంలో శుక్రవారం శ్రీ దుర్గాదేవి అమ్మవారు అర్చకులు సుబ్బరాయుడు భవాని ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీ కనక దుర్గా దేవి అమ్మ వారు శాకాంబరి దేవిగా ప్రత్యేక అలంకరణ భక్తులకు దర్శనము ఇచ్చారు. ఈ శాకాంబరి దేవి అమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు భారీగా వచ్చారు. ఈ సంధర్భంగా ఆలయ అర్చకులు సుబ్భారాయుడు భవాని మాట్లాడుతూ, లోక కల్యాణార్థం,సమస్త ప్రజలు, రైతులు పాడి పంటలతో సుభిక్షంగా వుండేందుకు శ్రీ కనక దుర్గాదేవి అమ్మ వారిని శాకాంబరి దేవి గా భక్తులందరి సహకారంతో ప్రత్యేక అలంకరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కర్నూలు నగర అభివృద్ధికి కృషి

### పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



**కర్నూలు జులై 11 ఆంధ్ర ప్రగతి :** కర్నూల్ నగర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాం అని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 45వ వార్డు అశోక్ నగర్ నందు పలు కాలనీల కు చెందిన అభివృద్ధి పనులకు మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి పైలాన్ ను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు 75.70 లక్షలు వెచ్చించి శ్రీనగర్( రూ49 లక్షలు ), అశోక్ నగర్(రూ17 లక్షలు )లలో మురుగు నీటి కాలువలు అభివృద్ధి చేయుటకు మరియు శ్రీకృష్ణ కాలనీ(రూ9.70 లక్షలు) యందు రోడ్డు ఎత్తు పెంచడానికి ఈ నిధులు వినియోగించడానికి అనుమతులు ఇచ్చామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ను మూడు నెలల లోపల తీసుకున్న పనులు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. స్థానిక ప్రజలు మురళి , ప్రసాద్ తదితరులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగా సమస్యలు అన్నియు తీర్చడానికి మరియు నగర అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని మంత్రి ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ సూపరింటెంట్ ఇంజనీర్ శేషసాయి,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి,45 వార్డు కార్పొరేటర్ మాణక్యమ్మ , ప్రసాద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శల పేరుతో జగన్ దండయాత్ర

### మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు



శ్రీసత్యసాయి,**జులై 11 ఆంధ్ర ప్రగతి** ::వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైఎస్ జగన్ పరామర్శ పేరుతో దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు.. పోలీసులు రక్షణ ఇవ్వకపోతే ఇవ్వలేదంటారు.. ఎక్కువ మంది పోలీసులను పెడితే.. 2 వేల మంది పోలీసులను పెట్టారని మళ్లీ ఇప్పుడు కామెంట్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. 500 మందితో వెళ్లి రైతులను పరామర్శించాలని వైఎస్ జగన్కు చెప్పాం.. కానీ, ఆయన చేసింది ఏంటి? అంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో రైతులు గురించి ఏ రోజైనా పట్టించుకున్నారా..? అని వైఎస్ జగన్ను నిలదీశారు మంత్రి సత్యకుమార్ యాదవ్.. 250 కోట్ల రూపాయలు మామిడి రైతుల కోసం ఈ ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చే శారు.. గతంలో ధరల స్థిరీకరణ నిధి అని ఏం చేశారు? అని ప్రశ్నించిన ఆయన.. వైఎస్ జగన్ రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు- గా ఉంది అంటూ మండిపడ్డారు.. అసలు, గత ఐదేళ్లలో ధర్మవరం మున్సిపాలిటీ- గురించి పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వంలో కేవలం వైసీపీ వారికి మాత్రమే లబ్ధి చేశారని ఆరోపించారు మంత్రి సత్యకుమార్ యాదవ్..

# తాట తీస్తానన్న పవన్ ఎక్కడ

### కాకినాడ ఘటనపై వైకాపా నేత కళ్యాణి

అమరావతి,**జులై 11 ఆంధ్ర ప్రగతి** :మహిళల మీద చెయ్యి వేస్తే తాట తీస్తా అన్న డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి విమర్శలు చేశారు. 50 మంది మహిళను నెల రోజుల నుంచి వేధిస్తే.. పవన్ కళ్యాణ్ గారు ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. టీడీపీ నేతల మద్దతుతో మహిళలు, చిన్నారులపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. హోం మంత్రి వంగలపూడి అనిత నివాసానికి కూత వేటు- దూరంలో డ్రగ్స్ దొరకడం దారుణ ఘటన అని వరుదు కళ్యాణి పేర్కొన్నారు. కాకినాడ జీజీహెచ్ రంగరాయ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న ఘటనపై ఆమె ధ్వజమెత్తారు. కాకినాడ జీజీహెచ్లో కీచక పర్వం జరిగింది. ల్యాబ్ అసిస్టెంట్ చేతిలో నెల రోజులకు పైగా వేదింపులకు గురయ్యారు. నేను చెప్పినట్లు- చేయకపోతే ఫెయిల్ చేస్తానని ల్యాబ్ అసిస్టెంట్ బెదిరించాడు. మహిళల మీద చెయ్యి వేస్తే తాట తీస్తా అన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్క?. 50 మంది మహిళలను నెల రోజుల నుంచి వేధిస్తే.. ఏమి చర్యలు తీసుకున్నారు. టీ-డీపీ నేతల మద్దతుతో మహిళలు, చిన్నారులపై హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయి. ఈ దుర్మార్గాలు హోమ్ మంత్రి అనిత కంటికి కనిపించవా?. పోలీస్ వ్యవస్థను కక్షయ సాధింపు చర్యలకు ప్రభుత్వం వాడుతుంది. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోయింది. హోం మంత్రి నివాసానికి కూత వేటు- దూరంలో డ్రగ్స్ దొరికాయి' అని వరుదు కళ్యాణి మండిపడ్డారు.

# సోషల్ మీడియా పోస్టులపై కన్ను

## తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు

## గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు -హోంమంత్రి అనిత హెచ్చరిక

**అనకాపల్లి,జులై 11 ఆంధ్ర ప్రగతి :**
సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ



సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టు-బడి అయిందని వెల్లడించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్ని అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజులు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

# కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

## విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు

## ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం




**అమరావతి,జులై 11 ఆంధ్ర ప్రగతి** ::కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందించారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. నిందితులపై కఠిన చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ- నియమించి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ-.. చక్రవర్తితో పాటు- మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినట్లు- విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.. నిందితులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నారు అధికారులు..

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

## కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



**తిరుమల,జులై 11 ఆంధ్ర ప్రగతి :**
టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

## జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ



**టోక్యో,జులై 11 ఆంధ్ర ప్రగతి :**
ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఎఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మీటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించు కునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది.

జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్‌ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబోరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపిడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

# దొంగచాటుగా మామిడికాయలు తెచ్చి రోడ్డుపై పోసి తొక్కించడమే వైసీపీ వాళ్ల సంస్కారం : నాదెండ్ల మనోహర్

**ప్రజలను బెదిరించడమే వైసీపీ నాయకులకు తెలుసన్న మంత్రి నాదెండ్ల మనోహర్**
**ధాన్యం సొమ్ము వంద శాతం రైతుల ఖాతాల్లోకి జమ చేశామని వెల్లడి**
**రైతుల పక్షాన నిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే చర్చకు రావాలని సవాల్ విసిరిన నాదెండ్ల**



**జులై 11 ఆంధ్ర ప్రగతి :**
మామిడి కాయలను దొంగచాటుగా తెచ్చి రోడ్డుపై పోసి తొక్కించడం వైసీపీ వాళ్ల సంస్కారమని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గుంటూరు జిల్లా తెనాలిలో నిన్న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ ఇటీవల చేపట్టిన మామిడి రైతుల పరామర్శ యాత్రపై ఆయన విమర్శలు గుప్పించారు. గతంలో మనిషిని, ఇప్పుడు మామిడి కాయలను జగన్ తొక్కించారని ఆరోపించారు.ప్రజలను బెదిరించడమే వైసీపీ నాయకులకు తెలుసని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అధిగమించి రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. 2024-25లో ధాన్యం సొమ్ము వంద శాతం రైతుల ఖాతాల్లోకి జమ చేశామని, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని అన్నారు.కేవలం ఫోటోలు, వీడియోల కోసం వైసీపీ నేతలు మామిడి పంటను ట్రాక్టర్ తో తొక్కించడం దుర్మార్గమని మంత్రి అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, పోలీసులతో పాటు వ్యవస్థలో ఉన్న వ్యక్తులను బెదిరించడం సరికాదని, రైతు పక్షాన నిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే చర్చకు రావాలని మంత్రి నాదెండ్ల సవాల్ విసిరారు.రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రయత్నించినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఇంధన సరఫరా స్విచ్ ఆఫ్ ?

## ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం



**వాషింగ్టన్ జులై 11 ఆంధ్ర ప్రగతి** :ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది.

అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు- పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు.

మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచనాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు- వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఎఫ్ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకుసాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు-చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

# ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు

- ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్న బుమ్రా
- ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్




లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు. ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో బుమ్రా 4 వికెట్లు తీయగా, సిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన కొద్ది సేపటికే బెన్ స్టోక్స్ (44) ఔటయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఇక వ్యక్తిగత స్కోర్ 99తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన రూట్ మరో 5 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్‌లో 37వ టెస్టు సెంచరీ నమోదు చేశాడు. సెంచరీ తర్వాత కాసేపటికే రూట్‌ను కూడా బుమ్రానే పెవిలియన్ చేర్చాడు. రూట్ ఔటైన తర్వాతి బంతికే ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్‌ను సైతం బుమ్రా బుట్టలో వేసుకున్నాడు. దీంతో 271 పరుగులకు ఇంగ్లాండ్ 7 వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత స్మిత్- కార్స్ మంచి పార్ట్‌నర్‌షిప్ చేయడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ మళ్లీ నిలబడింది. దీంతో 353-7తో మంచి స్థితిలోనే ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. లంచ్ తర్వాతి ఓవర్లోనే స్మిత్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే జోఫ్రా ఆర్చర్‌ను బుమ్రా అద్భుత బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చివర్లో బషీర్‌తో కలిసి కార్స్ కాసేపు పోరాడాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. కాసేపటికి కార్స్‌ను సిరాజ్ ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. దీంతో పేస్‌కు అనుకూలమైన ఈ పిచ్‌పై 9 వికెట్లు ఫాస్ట్ బౌలర్లే పడగొట్టారు. ఒక వికెట్ స్పిన్నర్ (జడేజా)కు దక్కింది. తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్‌ను పెవిలియన్‌కు పంపి టీమ్ఇండియాను గేమ్‌లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చర్‌ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.

# వైభవ్ టీమిండియాలో అరంగేట్రం చేయడం కష్టమే..




భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే. వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి. 2020లో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్ళను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు. గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు. దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం. కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అభ్యర్థన చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి ఉండాల్సి ఉంటుంది.

# ఆసియా కప్ 2025 రద్దు అయ్యే అవకాశం!!




సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు టోర్నమెంట్ రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి, శ్రీలంక క్రికెట్ కీలక అడుగు వేసి జులై 24న ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాయి. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, ఈ ఆరు దేశాల టోర్నమెంట్ ప్రారంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మిగిలి ఉన్న సమయంలో రెండు బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. సమావేశం ప్రణాళిక ప్రకారం జరుగుతుందని %ూజజ% ధృవీకరించినప్పటికీ, భారత్, శ్రీలంక లేకపోవడం ఈ టోర్నమెంట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కావచ్చు, కానీ అంతకు ముందు, జూలై 24న ఢాకాలో జరగనున్న ఏసీసీ సమావేశంలో బీసీసీ, శ్రీలంక క్రికెట్ పాల్గొనకపోవడం వల్ల టోర్నమెంట్ జరగడంపై ప్రశ్నలు తలెత్తాయి. ఏసీసీ సమావేశం ఢాకాలో జరగడంపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనను నిరవధికంగా వాయిదా వేయాలని బీసీసీఐ ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని ఒప్పించింది. ఈ పర్యటన ఆగస్టులో జరగాల్సి ఉంది. కానీ ఏసీసీ ఢాకాలో తన సమావేశాన్ని నిర్వహించింది, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితి బాగా లేనందున బీసీసీఐ సంతోషంగా లేదు. ఆసియా కప్ నిర్వహణపై బీసీసీఐ మౌనం వహించడం స్పాన్సర్లను, ప్రసారకర్తలను గందరగోళానికి గురి చేసిందని నివేదికలు చెబుతున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హైబ్రిడ్ మోడల్‌పై అంగీకరించిందని, దీని కింద పాకిస్తాన్ వేరే దేశంలో ఏదైనా అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్‌తో మ్యాచ్‌లు ఆడుతుందని నివేదిక పేర్కొంది. భారతదేశం ఇప్పటికీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాలని యోచిస్తోందా అని తెలుసుకోవడానికి ఏసీసీ అధికారికంగా బీసీసీఐని విచారించింది. సభ్య దేశాలన్నీ తమ ఏర్పాట్లను ఖరారు చేసుకోవడానికి 15 రోజుల సమయం ఇచ్చామని ఏసీసీ అధికారి ఒకరు తెలిపారు. ఏదైనా సభ్య దేశం స్వయంగా హాజరు కాకూడదనుకుంటే, వారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చు. కానీ సమావేశం ఢాకాలో మాత్రమే జరుగుతుంది. అయితే, భారత్, శ్రీలంక దీనిపై ఆసక్తి చూపలేదు. యాదృచ్ఛికంగా బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ ఆగస్టులో పరిమిత ఓవర్ల సిరీస్‌ను నిర్వహించాలని యోచిస్తున్నాయి. బీసీసీఐకి మూడు-నాలుగు బోర్డుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని ఆ అధికారి తెలిపారు. మేం దానిని పరిశీలిస్తున్నాం. భారత జట్టు రెండు-మూడు నెలలు ఖాళీగా కూర్చోవాలని బోర్డు కోరుకోదు. ఆసియా కప్ ఆతిథ్య హక్కులను నిలుపుకోవాలని బీసీసీఐ భావిస్తున్నప్పటికీ, టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌కు సన్నాహాలను ఖరారు చేసే ముందు ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉంది. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్లకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, అయితే క్రికెట్ వేరే విషయం అని అధికారి తెలిపారు. ఏసీసీ శ్రద్ధ చూపకపోతే, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగవచ్చు.

# హెచ్‌సీఏ అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ

- ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ



హెచ్‌సీఏ వివాదం కీలక మలుపు తిరిగింది. అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ అయింది. ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. ఇప్పటికే ఈడీ దగ్గర హెచ్‌సీఏకు చెందిన రెండు కేసులు ఉన్నాయి. జగన్ మోహన్ రావు వ్యవహారంతోపాటు బీసీసీఐ నిధుల దుర్వినియోగంపై ఈడీ విచారణ చేపట్టింది. కోట్ల రూపాయల నిధుల గల్లంతు, కాంట్రాక్ట్ ఇచ్చిన వ్యవహారంపై విచారణ ఈడీ చేపట్టనుంది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాల్లో అరెస్టైన అధ్యక్షుడు జగన్మోహన్ రావు సహా ఐదుగురికి 12 రోజుల పాటు రిమాండ్ విధించింది మల్కాజ్‌గిరి కోర్టు. పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. 2024 మే కంటే ముందు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఘటనలకు సంబంధించి తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి జూన్ 9న ఫిర్యాదు చేశారు. %ఎజూ% ఎన్నికల్లో నిలబడటానికి జగన్మోహన్ రావు అక్రమ ప్రవేశం పొందాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడమే కాకుండా అధ్యక్షుడిగా గెలవడానికి నకిలీ పత్రాలు, తప్పుడు అటెస్టెడ్ సంతకాలు ఉపయోగించాడు జగన్మోహన్‌రావు. %ఎజూ%లో నిధుల దుర్వినియోగం జరిగినట్లు %జ×ణ% గుర్తించింది. %వా=న%తో వివాదం తర్వాత ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ విచారణ రిపోర్టును సీఐడికి అందజేశారు అడిషనల్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి. జగన్మోహన్ రావుపై 465, 468, 471, 403, 409, 420 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదైంది. మాండ్ రిపోర్ట్‌లో మరిన్ని కీలక విషయాలు ఉన్నాయి. జగన్మోహన్‌రావు గౌలిపురా క్రికెట్ క్లబ్ పేరును శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుగా మార్చారని ఆరోపణలున్నాయి. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్స్ సంతకాలతో క్లబ్ యజమాని సంతకాలు సరిపోలడం లేదు. సంతకాల ఫోర్జరీపై బలమైన ఆధారాలు సీఐడీకి లభించాయి. %ఎజూ%లో నెలకొన్న అక్రమాలు, తప్పుడు పద్దతులు నిధుల దుర్వినియోగాన్ని వెలుగులోకి తెచ్చిన సీఐడీ%ౌ% నిధులను దుర్వినియోగం చేసినట్టు గుర్తించింది. ఈ కేసులో ఏ1గా జగన్మోహన్‌రావు, ఏ3గా శ్రీనివాసరావు, ఏ4గా సునీల్, ఏ5గా రాజేందర్, ఏ6గా జి.కవిత ఉన్నారు. శ్రీ చక్రక్లబ్‌కు గౌలిపుర క్రికెట్ క్లబ్ అని కూడా పేరు ఉంది. గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యవహారంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గురువారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో %జ×ణ% అధికారులు కేసు నమోదు చేశారు. ఫోర్జరీ చేసిన గౌలిపుర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్ల ద్వారానే జగన్మోహన్ రావు అడుగుపెట్టారు. అప్పట్లోనే జగన్మోహన్ రావు పోటీ చేయడాన్ని మిగతా సభ్యులు వ్యతిరేకించినప్పటికీ అధ్యక్షుడు కాకుండా ఆపలేకపోయారు.

# దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

- ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే
- మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదు
- గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు



గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూడడంతో బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు ఎక్కువ సమయం కుటుంబానికి కాకుండా ఆటకే కేటాయించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు ముందు గంభీర్ తన తల్లికి అనారోగ్యం దృష్ట్యా స్వదేశానికి వచ్చి వెంటనే ఇంగ్లాండ్ చేరుకున్న సంగతి తెలసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా ప్రధాన కోచ్ బీసీసీఐ నిబంధనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛతేశ్వర్ పుజారాతో జరిగిన ఇంటర్వ్యూలో కీలక అభిప్రాయాలను పంచుకున్నాడు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా.. దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదని.. దేశం కోసం ఆడేందుకు వచ్చామని అన్నారు. ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా తక్కువ మందితో ఆడాల్సి ఉంటుందని.. వారితో పని చేసి దేశం గర్వపడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. కుటుంబానికి సమయం కేటాయించాలి.. కానీ దేశం కోసం ఆడేందుకు వచ్చినప్పుడు దృష్టి అంతా ఇక్కడే ఉండాలన్నారు. తన వరకు ఈ లక్ష్యమే ఎక్కువ అని గంభీర్ చెప్పుకొచ్చాడు. మనకు ప్రతిరోజు పోరాటమేనని.. దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఇది తప్పదన్నాడు. మన విజయాలలో కుటుంబాల పాత్ర కూడా ఎక్కువగా ఉంటుందన్నాడు. ఆటగాళ్ల దృష్టంతా పూర్తిగా ఆటపైనే ఉండాలని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డారు. గతంలో ఈ బీసీసీఐ నిబంధనపై స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ విభిన్నంగా స్పందించాడు. కాస్త అసహనం కూడా వ్యక్తం చేశాడు. దీని వల్లే కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయి ఉంటాడని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. సురేష్ రైనా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, విదేశీ పర్యటనలకు కుటుంబ సభ్యులను అనుమతించకూడదని భారత జట్టు యాజమాన్యం విధించిన నిషేధమే కోహ్లీ, రోహిత్ టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అవ్వడానికి కారణమని పేర్కొన్నాడు. ఇది మళ్లీ వివాదానికి దారితీసింది. ప్రస్తుతం బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఉండి ఉంటే మరిన్ని రికార్డులు సృష్టించేవారని చాలా మంది విమర్శిస్తున్నారు.

# మిక్స్‌డ్ కాంస్య పోరుకు సురేఖ జోడీ

## వ్యక్తిగత ఈవెంట్‌లో సెమీసకు తెలుగు ఆర్చర్

## ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్-4



మాడ్రిడ్: తెలుగు స్టార్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ప్రపంచ కప్ స్టేజ్-4 పోటీల్లో మరో రెండు పతకాలకు చేరువైంది. ఇప్పటికే సహచరులతో కలిసి కాంపౌండ్ మహిళల టీమ్ ఈవెంట్‌లో ఫైనల్ చేరిన సురేఖ.. తాజాగా వ్యక్తిగత విభాగంలో సెమీఫైనల్‌కు, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్యం పోరుకు చేరుకుంది. శుక్రవారం జరిగిన మహిళల వ్యక్తిగత ఈవెంట్ క్వార్టర్స్‌లో టాప్‌సీడ్ సురేఖ 147-144తో హజల్ బురున్ (తుర్కియే)ని ఓడించి సెమీస్ చేరింది. ఇదే కేటగిరిలో మరో భారత అమ్మాయి పర్ణీత్ కౌర్ 142-141తో ఓజ్నర్ (తుర్కియే)పై గెలిచి సెమీసలో ప్రవేశించింది. ఇక కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ సెమీఫైనల్లో భారత ద్వయం, టాప్‌సీడ్ సురేఖ/రిషభ్ యాదవ్ 152-155తో నెదర్లాండ్స్ జంట చేతిలో ఓటమిపాలైంది. దీంతో శనివారం జరిగే కాంస్య పతక పోరులో ఎల్ సాల్వడార్ జంటతో సురేఖ జోడీ తలపడనుంది. కాగా, రికర్వ్ విభాగం మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ధీరజ్ బొమ్మదేవర/అంకిత ద్వయం 1-5తో స్విట్జర్లాండ్ జంట చేతిలో ఓడి ఆరంభ రౌండ్లోనే వెనుదిరిగింది.

# ఇక్కడ కూడా సిండికేట్ ఏర్పాటైంది

## : యాంకర్ ఉదయభాను ఆవేదన!

సినీ పరిశ్రమలో అవకాశాలు లేక చాలాకాలంగా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ప్రముఖ వ్యాఖ్యాత ఉదయభాను మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టాలీవుడ్‌లో ప్రముఖ వ్యాఖ్యాతగా వెలుగొందిన ఉదయభాను అకస్మాత్తుగా తెరపై కనుమరుగయ్యారు.

పరిశ్రమలో అవకాశాలు కరువవడంతో గత ఏడాది ఓ సభలో ఉదయభాను భావోద్వేగానికి గురయింది. టీవీలో కనిపించి ఐదేళ్లు అయిందని, అయినా అలుపెరగని ప్రయత్నాలు చేయడం వల్లనే ఇంకా నిలబడ్డానని చెప్పుకొచ్చింది. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మనసులో నుంచి తనను తుడిపేయలేరని వ్యాఖ్యానించింది. ఇప్పుడు మరోమారు అంతకు మించిన వ్యాఖ్యలనే ఉదయభాను చేసింది. తాజాగా, సుహాస్ హీరోగా నటించిన 'ఓ భామ అయ్యో రామ' సినిమా ప్రీరిలీజ్ వేడుకకు వ్యాఖ్యాతగా ఉదయభాను వ్యవహరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దర్శకుడు విజయ్ కనకమేడల.. వ్యాఖ్యాత ఉదయభానును చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ చాలా రోజుల తర్వాత ఉదయభాను మళ్లీ కార్యక్రమాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.దీనికి ఉదయభాను స్పందిస్తూ ఇదొక్కటే చేశానని, మళ్లీ చేస్తానన్న నమ్మకం లేదని పేర్కొంది. రేపు కార్యక్రమం ఉంటుంది. చేయాలనుకుంటాం, కానీ ఆరోజు వచ్చాక కార్యక్రమం మన చేతిలో ఉండదని, అంత పెద్ద సిండికేట్ ఎదిగిందంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుహాస్ మా బంగారం కాబట్టి ఈ కార్యక్రమం చేయగలిగానని చెప్పారు. ఉదయభాను చేసిన ఈ సంచలన వ్యాఖ్యల వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఉదయభాను వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. సిండికేట్ అయి తనను తొక్కివేస్తున్నారన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం పరిశ్రమలో చర్చనీయాంశమైంది.



# మా సినిమాకు ప్రభుత్వ తోడ్పాటు అవసరంలేదు

## : ఆర్.నారాయణమూర్తి



పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. వివిధ సినిమాలకు ప్రభుత్వ రాయితీలు కావాలంటూ నిర్మాణ సంస్థలు విజ్ఞప్తులు చేస్తున్న ఈ తరుణంలో, తన సినిమాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అవసరం లేదంటూ ఆర్. నారాయణమూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు.స్వీయ దర్శకత్వంలో ఆర్. నారాయణమూర్తి నటించిన 'యూనివర్సిటీ పేపర్ లీక్' మూవీ వచ్చే నెల 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ థియేటర్లో పలువురు ప్రజా ప్రతినిధులు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులు ఈ మూవీని వీక్షించారు. నారాయణమూర్తికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నుంచి రాయితీలు వద్దని, సినిమాను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అద్దంకి దయాకర్ తాను ప్రభుత్వంతో మాట్లాడి 'యూనివర్సిటీ పేపర్ లీక్' సినిమాకి టాక్స్ లేకుండా చేస్తానన్నారని, అలాగే తమ శ్రేయోభిలాషి, ప్రముఖ కవి అందెశ్రీ కూడా ఈ సినిమాకి టాక్స్ రాయితీ ఇప్పించాల్సిందిగా దయాకర్ ను కోరారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అయితే, తన సినిమాకు ట్యాక్స్ ఫ్రీ అవసరం లేదని నారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి తనకు ఏ సహకారం అవసరం లేదని, అయితే వారి నుంచి తాను కోరుకునేది ఈ సినిమాను ప్రమోట్ చేయడమేనన్నారు. సినిమా జనాల్లోకి వెళ్లేలా చేస్తే, ఏ మాత్రం సినిమా బాగున్నా జనానికి కనెక్ట్ అయి సక్సెస్ అవుతుందని అన్నారు.




# 'మహావతార్' విజువల్ వండర్‌లా ట్రైలర్

హొంబాలే ఫిలిమ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ 'మహావతార్ నరసింహ' విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహావతార్ నరసింహ ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ట్రైలర్ అత్యద్భుతంగా వుంది. హిరణ్యకశిపుడు బ్రహ్మ దేవుడి వరం కోసం ఘోర తపస్సు చేసే సీక్వెన్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. విష్ణువుపై భక్తితో ప్రహ్లాదుడు, తన నాస్తిక తండ్రి హిరణ్యకశిపుడి నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటాడు. ప్రహ్లాదుడిని రక్షించడానికి దిగివచ్చిన విష్ణువు అవతారమైన మహావతార్ నరసింహుడి రాకతో ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పించింది. ఎపిక్ విజువల్స్, అద్భుతమైన నేపథ్య సంగీతంతో ఈ ట్రైలర్ విజువల్ వండర్‌లా వుంది. సినిమా నెక్స్ లెవెల్ కి చేరుకుంది. భారతీయ చరిత్ర నుండి ఈ ఐకానిక్ కథను ఇంత అద్భుతంగా చూపడం ఇంతవరకు చూడలేదు.ఈ సందర్భంగా నిర్మాత శిల్పా ధావన్ మాట్లాడుతూ.. "శ్రీ నరసింహ, శ్రీ వరాహుల ఇతిహాస కథను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రతి ఫ్రేమ్, ప్రతి క్షణం, ప్రతి హార్ట్ బీట్ ఈ గొప్ప కథకు ప్రాణం పోసింది. నర్సింహ గర్జన వస్తోంది"అని అన్నారు. దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ "మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ మొట్టమొదటి యానిమేటెడ్ ఫీచర్ ట్రైలర్‌ను ఆయన కృపతో ఆవిష్కరించారు. ఆధ్యాత్మిక ప్రయాణం ప్రారంభమైంది"అని తెలిపారు. మహావతార్ నరసింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హొంబలే ఫిలమ్స్ సమర్పణలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 3డి లో ఐదు భారతీయ భాషలలో 2025 జులై 25న విడుదలవుతోంది.

# డెకాయిట్ కథలో ఇద్దరూ హీరోలే

## : అడివి శేష్

తెలుగు సినీ ఇండస్ట్రీలో కథల ఎంపికలో, పాత్రల ఎంపికలో డిఫరెంట్ గా ఆలోచించే అతితక్కువ మంది నటులలో అడివి శేష్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 'క్షణం', 'గూఢచారి', 'మేజర్' వంటి సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న శేష్.. కేవలం నటుడిగానే కాదు, రచయితగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఇప్పుడు అతను నటించిన 'డెకాయిట్' అనే సినిమా కోసం ఓ వర్గం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీ భాషల్లోనూ రూపొందుతున్న ఈ సినిమాకు షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో 'క్షణం', 'గూఢచారి' సినిమాల్లో సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన షానియల్.. ఈ సినిమాతో దర్శకుడిగా మారాడు. శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో అడవి శేష్ మాట్లాడుతూ, "డాకాయిట్ అనే సినిమా రెండు ప్రధాన పాత్రల చుట్టూ తిరుగుతుంది. ఇందులో నేను మాత్రమే కాకుండా మృణాల్ పాత్ర కూడా కథకు అంతే కీలకం. ఇది ప్రేమ కథే అయినా, రెగ్యులర్ ప్రేమ కథ కాదు. ఇందులో భావోద్వేగాలకు ఎక్కువ స్కోప్ ఉంటుంది. అందుకే ఇద్దరి పాత్రలు కూడా బలంగా ఉండాలి. ఈ కథలో నేను ఒక్కడినే లీడ్ అనే భావన నాకు ఎప్పుడూ లేదు. కథ బలంగా ఉండాలంటే ఈగోని పక్కన పెట్టాలి" అన్నారు. అలాగే మృణాల్ గురించి కూడా శేష్ ఆసక్తికరంగా వ్యాఖ్యానించాడు. "మేమిద్దరం ఇండస్ట్రీకి ఔట్‌సైడర్స్. పైగా స్క్రిప్ట్ కోసం ఎంత కష్టమైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం మమ్మల్ని కలిపింది. ఆమె పాత్రను రాసిన రైటర్‌గా కూడా నేను చెప్పగలగుతున్నాను, ఈ కథకు ఆమె కీలకం. మేమిద్దరం కలిసి పనిచేస్తున్నప్పుడు ఓ సహజమైన అనుబంధం కనిపిస్తుంది. అందుకే 'డెకాయిట్' ఇద్దరి హీరోల సినిమా అనిపిస్తోంది" అన్నారు. ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, మేకింగ్ స్టిల్స్ చూసినవారు సినిమాలో శేష్ యాక్షన్, మృణాల్ ఎమోషనల్ స్ట్రాంగ్ గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. డెకాయిట్ గెటప్‌లో శేష్ స్టైల్, మృణాల్ గెటప్‌కి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ చూసిన తరువాత వీరి కాంబినేషన్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా కథ, టేకింగ్, పాత్రల ప్రాధాన్యం అన్నిటినీ దృష్టిలో పెట్టుకుంటే.. డెకాయిట్ సినిమా ఒక మల్టీ లెవల్డ్ ఎమోషనల్ యాక్షన్ లవ్ స్టోరీగా ఉండబోతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.





# పెళ్లి చేసుకోవాలని లేదు

కమల్ హాసన్ కూతురుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శృతి హాసన్ తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలోనే శృతి హాసన్ ప్రేమ వైపు అడుగులు వేసింది. లండన్‌కి చెందిన నటుడు మైఖేల్ కోర్సేల్‌లో చాలా కాలం ప్రేమలో ఉంది. కానీ ఇద్దరి మధ్య కొన్ని విషయాల్లో వివాదాలు తలెత్తడంతో విడి పోయారు. ఇండియాకు పలు సార్లు మైఖేల్ ను తీసుకు వచ్చిన శృతి హాసన్, అతడిని తన తండ్రి కమల్ హాసన్‌కి కూడా పరిచయం చేసింది. ఇద్దరూ కలిసి జీవితం పంచుకోవడం సాధ్యం కాదని భావించి విడి పోయారు. ప్రేమ విషయంలో శృతి హాసన్ చాలా బోల్డ్‌గా ఉంటుంది. తన ప్రేమ విషయాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా చెబుతూనే ఉంది. మైఖేల్ తో బ్రేకప్ తర్వాత శంతను హజారికాతో ప్రేమలో పడిన శృతి హాసన్ పెళ్లి వరకు వెళ్లాలి అనుకుంది. 2020లో మొదలైన వీరి ప్రేమ వ్యవహారం 2024 వరకు కొనసాగింది. కొన్ని కారణాల వల్ల ఇద్దరూ విడిపోయారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు సహజీవనం సాగించిన వీరిద్దరు పెళ్లి చేసుకోవాలని అనుకున్నా కూడా సాధ్యం కాలేదు. అందుకే ప్రేమ, పెళ్లి విషయంలో శృతి హాసన్ చాలా అసహనంగా ఉన్నట్లు తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు చూస్తే అర్థం అవుతుంది. ఇటీవల ఒక చిట్ చాట్‌లో శృతి హాసన్ మాట్లాడుతూ వివాహం చేసుకోవాలంటే ఇరువురిలోనూ నిబద్ధత, విధేయతలు ఉండాలి. కానీ ఒకరిలో మాత్రం అది ఉంటే కలిసి జీవితం ముందుకు సాగడం కష్టం అవుతుందని అంది. ప్రస్తుతం తాను ఒంటరి జీవితంలో ఉన్నాను, ఒంటరితనం నాకు కొత్తేం కాదు, నా జీవితంలో ఎక్కువ సంవత్సరాలు ఒంటరిగానే ఉన్నాను. జీవితంలో చాలా విషయాలను ఒంటరిగా ఉన్నప్పుడు మాత్రమే నేర్చుకున్నాను. కనుక ఒంటరితనం ను ఇబ్బందిగా ఫీల్ కాను అంది. అంతే కాకుండా ఒంటరిగా ఉండటం అనేది తప్పేం కాదని కూడా శృతి హాసన్ చెప్పుకొచ్చింది. పెళ్లి చేసుకోవాలని ప్రస్తుతానికి లేదని, పెళ్లి చేసుకుంటే తల్లిగా బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. సింగిల్ మదర్‌కి ఉండే కష్టాలు నాకు తెలుసు. అందుకే పెళ్లి చేసుకుని, ఏవో కారణాల వల్ల విడి పోయి సింగిల్ మదర్‌గా ఇబ్బందులు పడటం నా వల్ల కాదని శృతి హాసన్ చెప్పుకొచ్చింది.

# విశాఖలో అల్లు అర్జున్ మల్టీప్లెక్స్!

అల్లు అర్జున్ బ్రాండ్ అన్ని వైపులా విస్తరిస్తోంది. ఏసియన్ సినిమాస్ తో కలిసి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ (AAA ) హైదరాబాద్ సత్యం థియేటర్ స్థానంలో AAA మల్టీప్లెక్స్ ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మల్టీప్లెక్స్ ని అత్యంత వేగంగా నిర్మించి సినీప్రియులకు అంకితమిచ్చారు. ఎస్.ఆర్. నగర్, అమీర్ పేట్ నడిబొడ్డున స్టూడెంట్స్, స్థానికులకు ఇది హాట్ స్పాట్ గా వెలుగొందుతోంది. ఏఏఏ సినిమాస్ తొలి వెంచర్ ఇప్పటికే గ్రాండ్ సక్సెసైంది.

ఇంతలోనే పలు నగరాలకు ఏఏఏ సినిమాస్ ని విస్తరించాలని ఏషియన్ నారంగ్, అల్లు అర్జున్, అల్లు అరవింద్ బృందం ప్లాన్ చేస్తున్నట్టు కథనాలొచ్చాయి. ఇప్పుడు బీచ్ సొగసుల విశాఖ నగరంలో AAA మల్టీప్లెక్స్ నిర్మాణం మొదలైంది. ఇంతకుముందే అల్లు అరవింద్- ఏషియన్ నారంగ్ మల్టీప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించినట్టు కథనాలొస్తున్నాయి.ఇరు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత సుందరమైన బీచ్ సిటీగా విశాఖపట్నం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఇప్పుడు హైదరాబాద్ తలదన్నేలా జేజమ్మ లాంటి ప్రాజక్టులు ఇక్కడ శరవేగంగా నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ లో ఉన్న అన్ని బ్రాండెడ్ స్టార్ హోటల్స్, మాల్స్, మల్టీప్లెక్సులకు సంబంధించిన శాఖలు ఇక్కడ వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రతిష్ఠాత్మక ఇనార్బిట్ మాల్ కూడా అత్యంత భారీగా విశాఖ నగరం నడిబొడ్డును నిర్మితమవుతోంది. ఈ మాల్ లోనే ఇప్పుడు AAA సినిమాస్ ని కూడా ప్రారంభించేందుకు నారంగ్- అల్లు బృందాలు తహతహలాడుతున్నాయి.

